


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
జూన్ 2, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## గాజాలో అన్నార్తులపైకి కాల్పులు 31 మంది మృతి

### కాల్పుల నుంచి తప్పించుకునేందుకు జనం పరుగులు

### 170 మందికి పైగా గాయాలు .. ఇజ్రాయెల్‌పై విమర్శల వెల్లువ



రఫా (గాజా స్ట్రిప్): గాజాలో మాటలకందని ఘోరం చోటుచేసుకుంది. అన్నార్తులపై ఇజ్రాయెల్ సైన్యం ఆదివారం విచక్షణారహితంగా కాల్పులకు తెగబడింది. ఐరాస సాయాన్ని కాదని అమెరికా దన్నుతో గాజా లో ఇజ్రాయెల్ స్వయంగా సహాయ కేంద్రాలను మొదలుపెట్టడం తెలిసిందే. వాటినుంచి ఆహారం తెచ్చుకోవడానికి వెళ్తున్న వారిపై తూటాల వర్షం కురిపించింది. ఆ కాల్పుల్లో 31 మంది పాలస్తీనావాసులు బలయ్యారు. కనీసం 170 మందికి పైగానే గాయపడ్డట్టు హమాస్ వర్గాలు వివరించాయి. సహాయ కేంద్రానికి కిలోమీటర్ దూరంలో ఈ దారుణం జరిగినట్టు గాజా ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు ప్రత్యక్ష సాక్షులు కూడా తెలిపారు. దీనిపై అంతర్జాతీయంగా దుమారం రేగుతుండటంతో ఇజ్రాయెల్ తీవ్ర ఇరకాటంలో పడింది. అలాంటి ఉదంతమేదీ ఇప్పటిదాకా తమ దృష్టికి రాలేదని నెతన్యాహు ప్రభుత్వం చెప్పుకొచ్చింది. దీనిపై దర్యాప్తు చేపట్టినట్టు పేర్కొంది.



## ముస్లిం ఓట్ల కోసమే బుజ్జగింపు రాజకీయాలు

### బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసలను ప్రోత్సహిస్తున్నారు

### బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై కేంద్రమంత్రి అమిత్ షా

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిప్పులు చెరిగారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం ముస్లింల ఓట్ల కోసమే ఆపరేషన్ సిందూర్‌ను, వక్ఫ్ సవరణ బిల్లును గుడ్డిగా వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం కోల్‌కతాలో బీజేపీ నేతలు, కార్యకర్తల సమావేశంలో అమిత్ షా ప్రసంగించారు. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మమతా బెనర్జీ శకం 2026లో ముగుస్తుందని తేల్చిచెప్పారు. ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకిస్తున్న ముఖ్యమంత్రికి మహిళలు తగిన గుణపాఠం నేర్పడం ఖాయమని పేర్కొన్నారు. ఉగ్రవాదులను నరేంద్ర మోదీ ప్రభుత్వం అణచివేయడాన్ని మమతా బెనర్జీ భరించలేపోతున్నారని విమర్శించారు. ఓటు బ్యాంక్‌ను కాపాడుకొనేందుకు ఎంతకైనా దిగజారుతున్నారని ఆక్షేపించారు. పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో పశ్చిమబెంగాల్ వ్యక్తులు కూడా మరణించారని, అయినప్పటికీ మమతా బెనర్జీ నోరెత్తలేదని తప్పుపట్టారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన హింసాకాండ వెనుక తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ హస్త ఉందని అమిత్ షా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతోనే బంగ్లాదేశ్ నుంచి బెంగాల్‌లోకి అక్రమ వలసలు కొనసాగుతున్నాయని చెప్పారు. వసలదార్ల కోసం సరిహద్దులు తెరిచేశారని విమర్శించారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు కేవలం

(మిగతా 2వ పేజీలో)



## రాష్ట్రంలో ఓ కుటుంబ డ్రామా నడుస్తోంది

**దండుకున్న సొమ్ము పంపకాల్లో గొడవలే ఇందుకు కారణం**

**ఆ డ్రామాలో మనం పాత్రధారులం కావాల్సిన అవసరం లేదు**

**బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయి**

**రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్: రాష్ట్రంలో ఇప్పుడు ఓ కుటుంబ డ్రామా నడుస్తోందని, అధికారంలో ఉన్నప్పుడు దండుకున్న సొమ్మును పంచుకోవడంలో తలెత్తిన గొడవలే ఇందుకు కారణమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన

(మిగతా 2వ పేజీలో)



## అర్హుల లెక్క తేలాకే.. యువ వికాసం

### నేటి మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం వాయిదా

**పథకంపై కేబినెట్‌లో చర్చించాక నిర్ణయం**

**ఈ నెల 5న సమావేశం కానున్న రాష్ట్ర మంత్రివర్గం**

**రాజీవ్ యువ వికాసంతో పాటు వివిధ పథకాలపై చర్చించే అవకాశం**

**నేడు రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయం**

**మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సుదీర్ఘ భేటీ**

హైదరాబాద్: రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాల జారీ వాయిదా పడింది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తొలి రెండు కేటగిరీల వారికి యూనిట్లకు సంబంధించిన మంజూరు పత్రాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే అర్హులందరికీ మంజూరు పత్రాలు ఇచ్చేందుకు కొంత సమయం పడుతుంది కాబట్టి ఈ అంశంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించాలని నిర్ణయించారు. ఈ నెల 5న రాష్ట్ర కేబినెట్ భేటీ కానుంది. ఇందులో రాజీవ్ యువ వికాసంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ఇతర కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఆదివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో రాష్ట్ర మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. దాదాపు రెండున్నర గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ సదస్సులు, రాజీవ్ యువ వికాసం, వానాకాలం పంటల సాగు సన్నద్ధత, ఉద్యోగుల సమస్యలు, క్షేత్రస్థాయిలో పరిస్థితులు, జిల్లాల్లో మంత్రులు చేసిన పరిశీలన, రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో..మొత్తం నాలుగు కేటగిరీలకు సంబంధించి ప్రభుత్వానికి అందిన ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే అర్హుల ఎంపిక జరపాలని, ఈ పథకం కింద అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో చోటు దక్కకుండా, అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని మంత్రులు సూచించారు. క్షేత్రస్థాయిలో కూడా ఈ పథకం కింద వచ్చిన దరఖాస్తుల విషయంలో ఫిర్యాదులు వస్తున్నాయని, కాబట్టి అత్యంత పారదర్శకంగా పరిశీలన జరపాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ నేపథ్యంలోనే దరఖాస్తుల పరిశీలన పూర్తయ్యాకే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని, ఇందుకు జిల్లాల్లో ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చూడాలని మంత్రులకు సీఎం సూచించారు.

**క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని అప్రమత్తం చేయండి: సీఎం**

రాష్ట్రంలో ధాన్యం కొనుకోలుకు సంబంధించిన అంశాలపై మంత్రులు క్షేత్రస్థాయి పరిస్థితులను సీఎంకు వివరించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని ఈ సందర్భంగా మంత్రులు అభినందించారు. కాగా ధాన్యం కొనుగోళ్లపై సీఎం జిల్లాల వారీగా సమీక్షించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులతో పాటు

(మిగతా 2వ పేజీలో)



## స్లాట్ బుకింగ్ నేటి నుంచే..

**రాష్ట్రవ్యాప్తంగా అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలుకు శ్రీకారం**

**రిజిస్ట్రేషన్ల శాఖ వెబ్‌సైట్‌లో ఏఐ చాట్‌బాట్ 'మేధ'సేవలు కూడా..**

**క్రయవిక్రయదారుల సందేహాల నివృత్తి కోసం ప్రత్యేక వాట్సాప్ నంబర్ ఏర్పాటు**

**82476 23578కు వాట్సాప్ చేస్తే కార్యాలయ లొకేషన్, స్లాట్ బుకింగ్ వేళల సమాచారం పొందే వీలు**

**అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోమవారం నుంచి స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి రానుంది. స్లాట్‌బుకింగ్‌తోపాటు కృత్రిమ మేధ (ఏఐ) సహకారంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వెబ్‌సైట్‌లో చాట్‌బాట్ 'మేధ'సేవలు కూడా ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

(మిగతా 2వ పేజీలో)




## ఆపరేషన్ కగార్ పేరుతో నరమేధం

### ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొనేందుకు అంతా ఏకం కావాలి

### రౌండ్ టేబుల్ సమావేశంలో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

## ఒక్క రోజే 90 వేల మంది!


### ఆలయ ముఖ మండపంలో శ్రీస్వామి దర్శనం కోసం క్యూలో నిల్చున్న భక్తులు

### యాదగిరిగుట్ట ఆలయ చరిత్రలోనే రికార్డు స్థాయిలో పోటెత్తిన భక్తజనం

### వేసవి సెలవులు ముగుస్తుండటంతో భారీగా రాక.. కిక్కిరిసిన క్షేత్రం

### ధర్మ దర్శనానికి 4 గంటలకుపైగా సమయం.. రూ. 79.51 లక్షల నిత్యాదాయం

యాదగిరిగుట్ట: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట చరిత్రలోనే తొలిసారిగా శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని ఆదివారం రికార్డు స్థాయిలో 90 వేల మందికిపైగా భక్తులు దర్శించుకున్నారు. వేసవి సెలవులు ముగుస్తుండటంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా ఆలయానికి తరలిచ్చారు. వేకువజాము నుంచే దైవ దర్శనానికి ఎక్కువ సంఖ్యలో భక్తులు రావడం మొదలవడంతో ఆలయ పరిసరాలు, క్యూలు, ప్రసాద విక్రయశాల, బస్టాండ్, కల్యాణకట్ట, సత్యనారాయణస్వామి వ్రత మండపం, మెట్ల దారి కిక్కిరిసిపోయింది. స్వామి వారి ధర్మ దర్శనానికి 4 గంటలకుపైగా సమయం పట్టగా వీఐపీ దర్శనానికి 2 గంటల సమయం పట్టింది. ఆదివారం రాత్రి ఆలయాన్ని మూసేసే వరకు దర్శనం కోసం క్యూలో భక్తులు నిల్చున్నారు. ఉదయం వేకువజామున 4:30 గంటల నుంచి రాత్రి 7:45 గంటల వరకు 87 వేల మందికిపైగా భక్తులు యాదగిరీశుని దర్శించుకోగా రాత్రి 8 గంటల నుంచి రాత్రి 10 గంటల



# కోమటిరెడ్డి రెడ్డికి హ్యాపీ బర్త్ డే...

- శుభాకాంక్షలు తెలిపిన టైగర్ తమ్మడబోయిన అర్జున
- వేల కొద్ది హాజరైన అభిమానులు కార్యకర్తలు





నల్లగొండ(వార్త మిర్రర్):- మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు టైగర్ తమ్మడబోయిన అర్జున్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. శాలువా కప్పి, పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు%ఎ%. అత్యంత సన్నిహితుడు, శ్రేయోభిలాషి అయిన అర్జున్ రాకతో క్యాంప్ కార్యాలయం సందడి నెలకొంది.. మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి, అభిమానుల కోరిక మేరకు పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు... వేల సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు, నాయకులు హాజరై కేక్ కట్ చేయించారు.. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ, నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరే, ప్రజా నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని, ప్రజలకు కష్టం వస్తే ఏమాత్రం వెనకడుగు వెయ్యని నాయకుడు మునుగోడుకు దొరకడం భగవంతుడి కృప అంటూ కొనియాడారు.. పేద ప్రజలకు ఆసరాగా నిలిచే ఆయన గొప్పతనం చాలా గొప్పదన్నారు.. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోమటిరెడ్డి జన్మదిన వేడుకలకు హాజరై, ఆయనను శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్చం అందించారు..ప్రజల శ్రేయస్సు కోరే ప్రజా నాయకుడైన కోమటిరెడ్డి, ఇలాంటి వేడుకలు ఎన్నో జరుపుకోవాలని అర్జున్ కోరుకున్నారు. పదవి ఉన్నా లేకున్నా మకుటం లేని మహారాజు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని అర్జున్ కొనియాడారు.. నిత్యం ప్రజల హితం కోరే రాజగోపాల్ రెడ్డికి, మంత్రి పదవి రావాలని ఆయన ఆకాంక్షించారు.. ఉమ్మడి జిల్లా డిసిసిపి అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత హాజరయ్యారు.. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత పారమళ్ళ లింగం, గురూజీ సాల్వాచారి, గుజ్జరీ రాము, కేతపల్లి ప్రశాంత్, కొత్త సాయి వరుణ్, వాస తరుణ్, రేఖ రాంబాబు, కందుకూరి వెంకటేష్, నీలం ఆంజనేయులు, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు..






## ఐ ఎన్ యు సి చౌటుప్పల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 01 : మునుగోడు శాసనసభ్యులు కోమ టిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఐ ఎన్ యు సి చౌటుప్పల్ మండల డివిజన్ అధ్యక్షులు బండమీది ఎల్లయ ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్ గౌడ్ కోశాధి, కారి మహమ్మద్ సలీం ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వ హించడం జరిగింది. తనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్, పాల్గొనడం జరిగినది. అనంతరం బోయ రామచందర్ మాట్లా డుతూ రాజగోపాల్ రెడ్డి సామాన్య ప్రజాధికానికి అందుబాటులో ఉంది పేదరిగానికి వైద్య విద్య సౌకర్యాలు కల్పిస్తూ పేదల పెన్నిధిగా దాతృత్వం చాటుకున్నారు అని అన్నారు. ఐ ఎన్ యు సి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామ కూర రాజయ్య,ఐ ఎన్ టి యు సి చౌటుప్పల్ మండలం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా, ఐ ఎన్ టి యుసి చౌటుప్పల్ ము న్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్,పెయింటింగ్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఊ దారి నరసింహ, మాజీ అధ్యక్షులు పిల్ల మల్లేష్, ఏచూరి అనిల్ కుమార్, ఎర్ర శంకరయ్య, బొడగే శ్రీనివాస్, వద్దేపల్లి రాజు, ఊదరి స్వామి,జిల్లా సూర్యనారాయణ,బుచ్చిరాములు, తదితరులు పాల్గొన్నారు..

# స్లాట్ బుకింగ్ నేటి నుంచే..



అధికారులతో ఆదివారం నిర్వహించిన సమీక్షలో ఆదేశాలు జారీ చేశారు. వాస్తవానికి స్లాట్ బుకింగ్ విధానాన్ని ఇప్పటికే రెండు దశల్లో పైలట్ ప్రాజెక్టు పద్ధతిన అమలు చేశారు. తొలిదశలో ఏప్రిల్ 10 నుంచి 22 మధ్య, రెండో దశలో మే 12 నుంచి 25 దాకా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ విధానం ద్వారా ఇప్పటివరకు 45,191 డాక్యుమెంట్లు రిజిస్టర్ అయ్యాయని.. మాన్యువల్ విధానంతో పోలిస్తే సుమారు 3 వేల వరకు ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరిగాయని సమీక్షలో అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రజలకు సులభతరమైన సేవలను పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా సోమవారం నుంచి రాష్ట్రంలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేయాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. అయితే స్లాట్ బుకింగ్‌తోపాటు ప్రతి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఐదు మాన్యువల్ రిజిస్ట్రేషన్లు చేసే విధానం కూడా కొనసాగనుంది.

### వాట్సాప్‌లోనే సమాధానాలు

ఆస్తుల క్రయవిక్రయదారులు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వెబ్‌సైట్ ద్వారా నేరుగా సందేహాలు నివృతి చేసుకొనేందుకు 82476 23578 అనే నంబర్‌కు వాట్సాప్‌లో సందేహాలు పంపితే వెంటనే సమాధానాలు వచ్చేలా ఏర్పాట్లు పూర్తయ్యాయి. అలాగే సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, అందుబాటులో ఉండే సమయం, డీడ్‌లవారీగా రిజిస్ట్రేషన్ చార్జీలు, మార్కెట్ విలువలను కూడా నేరుగా క్రయవిక్రయదారుల సెల్‌ఫోన్లకు పంపేలా అధికారులు సాఫ్ట్‌వేర్ రూపొందించారు.

### ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లు కూడా..: మంత్రి పొంగులేటి

సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ క్రయవిక్రయదారుల సమయాన్ని ఆదా చేయడంతోపాటు వారికి అవినీతిరహిత పారదర్శక సేవలందించడమే లక్ష్యంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమల్లోకి తెచ్చామన్నారు. పైలట్ పద్ధతిలో ఈ విధానం ద్వారా రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిలో 94 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేసినందున రాష్ట్రవ్యాప్తంగా స్లాట్ బుకింగ్‌ను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ విధానం అమలు దృష్ట్యా పనిభారం అధికంగా ఉన్న 9 కార్యాలయాల్లో సబ్‌రిజిస్ట్రార్ సహా అదనపు సిబ్బందిని నియమించామని చెప్పారు. ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు (మధ్యాహ్న భోజన సమయంలో మినహా) ప్రజలు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని.. ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్‌లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అత్యవసర సందర్భాల్లో నేరుగా రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి వీలుగా సాయంత్రం 5 గంటల నుంచి 5:30 గంటల మధ్య 5 వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతినిస్తామన్నారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి తెస్తున్నందున ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని పొంగులేటి పేర్కొన్నారు.

### త్వరలోనే ఈ%-%ఆధార్..

రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసేలా త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ%-%ఆధార్‌ను కూడా తీసుకొస్తామని.. అక్రమ రిజిస్ట్రేషన్లు జరగకుండా త్వరలోనే డెవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్‌ను అందుబాటులోకి తెస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. లేఅవుట్లవారీగా రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు ఎరుపు రంగులో కనిపించేలా మాడ్యూల్‌ను రూపొందిస్తున్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

# రాష్ట్రంలో ఓ కుటుంబ డ్రామా నడుస్తోంది



పార్టీ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ.. అవినీతి, అక్రమాలు చేసి దోచుకున్న ఆస్తుల కోసం జరుగుతున్న గొడవల్లో మనం పాత్రధారులం కావాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ నేతల అవినీతి, అక్రమాలపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కేంద్రంలో మూడుసార్లు అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం, ప్రధాని మోదీ ఆధ్వర్యంలో మచ్చలేని పాలన సాగిస్తోందన్నారు. మోదీ పాలనపై ఎలాంటి చర్చకైనా తాను సిద్ధమన్నారు. విద్యుత్, ఎరువులు, రైతుల సంక్షేమంపై చర్చకు సిద్ధమా? అని కాంగ్రెస్‌కు సవాలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలన్నారు. రాహుల్ గాంధీకి దేశ చరిత్ర తెలియదని ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. కాగా, తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. బీజేపీ జిల్లా, మండల పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు.

### వర్క్‌షాప్‌కు పలువురు డుమ్మా..

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వర్క్‌షాప్‌కు పలువురు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు గైర్హాజరయ్యారు. మొత్తం 11 మంది ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల్లో కేవలం నలుగురు మాత్రమే హాజరయ్యారు. పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, డీకే అరుణ, ఆర్.కృష్ణయ్య, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు హజరయ్యారు. ఎంపీ కె.లక్ష్మణ్ నిజామాబాద్ పర్యటనలో ఉన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు అర్వింద్, గోడెం నగేశ్ గైర్హాజరయ్యారు.



## ఓపెన్ నాలా సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు కాలనీవాసుల వినతి

బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ ఓం సాయి కాలని లో గత కొన్ని సంవత్సరాలుగా నెలకొన్న జటిలమైన ఒపెన్ నాల సమస్య పరిష్కారానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి స్థానిక కాలనీవాసులు వినతి పత్రాన్ని అందజేశారు. ఓపెన్ నాలా కారణంగా తీవ్ర అవస్తలను ఎదుర్కోవలసి వస్తోందని ఈ సందర్భంగా వారు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. సమస్య పరిష్కారం కొరకు ఓపెన్ నాలను అండర్ గ్రౌండ్ పైప్ లైన్ గా నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ సమస్యను సంభందిత అధికారులతో మాట్లాడి తప్పక పరిష్కారం చూపుతానని సబితా ఇంద్రారెడ్డి, కాలనీవాసులకు హామి ఇచ్చారు. ఈ సందర్భంగా కాలని వాసులు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షులు మామిడి సుదర్శన్ రెడ్డి, అధ్యక్షులు కృష్ణమాచారి, ఓం సాయి కాలని మాజీ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ, మీర్పేట మున్సిపల్ 16 వార్డు డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు అర్కల కామేశ్ రెడ్డి, కాలని వాసులు విజయ్, కిషోర్, ధారల శ్రీధర్, కూమార్ శెట్టి, రోజెకర్ మరియు కాలని వాసులు పాల్గొన్నారు.



## న్యూజిలాండ్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ, జూన్ 1:-(వార్తమిర్రర్) : న్యూజిలాండ్ లో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ ఆధ్వర్యంలో అక్లాండ్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపు కున్నారు. భారత ప్రభుత్వ కౌన్సలేట్ జనరల్ ఆక్లాండ్ డాక్టర్ మదన్ మోహన్ సేథీ పాల్గొని కార్యక్రమాలను తిలకించారు. తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంకు చెందిన ప్రముఖ నేత్ర నిధి వ్యవస్థాపకులు, మీల్స్ ఆన్ వీల్స్ ఉచిత భోజనం అందించే లయన్ డైమండ్ మాషిట్టి శ్రీనివాస్, గీత కుమార్తె అయిన తెలంగాణ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కావ్య పృథ్వీరాజ్ బృందాశ్రిని మెమెంటో అందించి అభినందించారు. తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా కార్యక్రమాలు నిర్వహించారు.

## అమెరికా పర్యటనను ముగించుకొని వస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డికి స్వాగతం

::: ఊర్కొండ మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్



ఊర్కొండ జూన్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:- బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి అమెరికాలో కుమారుడి గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి దంపతులు తమ కుమారుడి అమెరికాలోని ప్రతిష్ఠాత్మకమైన యూనివర్శిటీ నుంచి తన గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి తన కుటుంబ0 తో,హాజరయ్యారు.ఈ సందర్భంగా తన కుమారుడి విజయోత్సవ కార్యక్రమం లో పాల్గొని అక్కడి నుండి స్వామి వివేకానంద 1893 సెప్టెంబర్ 11 న అమెరికాలో చికాగో నగరంలో ప్రపంచ దేశాధి నేతల మధ్య "సిస్టర్స్ అండ్ బ్రదర్స్ ఆఫ్ అమెరికా"అంటూ భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన సభను సందర్శించడం చాలా సంతోషంగా ఉందని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. నేడు తన రాకతో పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారు.

## భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను కాపాడడం కోసం పోరాటం చేస్తాం.!

### సగరులను బీసీ.డీ నుంచి ఏ లోకి మార్చాలి..

### సగరులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి మన సత్తా చాటాలి.!




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ ఈ భూమండలంలో మీద ఉన్న సర్వ జీవులకు ప్రాణాకరమైనటువంటి పవిత్ర గంగను ఒంటి కాలుపై కఠోర తపస్సు చేసి, భువి నుంచి దివి భువికి తీసుకొచ్చి నటువంటి భగీరథ చరిత్ర మాదని సగరులుగా గర్వపడుతున్నాము. ఒకవైపు చరిత్ర గొప్పగా ఉంటది, పేరు దిబ్బగా ఉన్న చరిత్రగా ఈ సమాజంలో సమానత్వాన్ని సాధించుకునే లక్ష్యం తోటి భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను కాపాడుకోవటం కోసం పోరాటం కొనసాగిస్తున్నాం అని అన్నారు.ఈ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాలు మమ్మల్ని సమాజంలో ఉన్న ఉన్నటువంటి ఇతర కులాలతో వర్గాలతో సమానంగా చూడాలని సగరులం బీసీ డీలో ఉండడం కారణంగా మా సగర విద్యార్థులకు కాలేజీలో సీట్లు రాకపోవడం, ఉద్యోగ పరంగా, ఆర్థికంగా ఎదిగ లేకపోవడం వల్ల బీసీ దీనిలో ఉండుట కారణంగానే జరుగుతున్నాయని, ఇలాంటి పరిస్థితులు మారాలని డిమాండ్ చేస్తా అని అన్నారు. 1986లో ఎన్ టి రామారావు ఇచ్చినట్టు 166 జీవోను మరో మరో జీవోని ప్రవేశపెట్టి సగరులను బీసీ డీ నుంచి ఏలోకి చేర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కుల వృత్తుల మీద ఆధారపడ్డ సగరులమైన మేము కార్మికుల బోర్డు ఏదైతే ఉందో దానికి సగరులను చైర్మన్ గా చేసి 5000 / కోట్ల కేటాయించి కార్మికుల సంక్షేమం కోసం నిధులు కేటాయించాలనిడిమాండ్ చేశారు గత ప్రభుత్వమేదైతే ఉందో 29 జీవోను 59 జీవో ని మార్చి మాకు అన్యాయం జరిగిందో 59 జీవో ని సవరణ చేసి నుంచి 25% ప్రభుత్వ కాంట్రాక్టర్లు ఎండి లేకుండా పనులు కేటాయించాలని డిమాండ్ చేశారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ సగరులకు అత్యధిక సీట్లు కేటాయిస్తే ఆ పార్టీకి మద్దతుగా ఉంటామని తెలిపారు, సగరులకు మరొక విషయాన్ని గుర్తు చేస్తున్నాను రాబోయే స్థానిక ఎన్నికల్లో సగరులు గ్రామ సర్పంచి నుంచి, ఎంపిటిసి, ఎంపీపీ, ప్రతి ఎన్నికల్లో సగరులు పోటీ చేయాలని పిలుపునిచ్చారు మన బలం మన సగరుల బలం చూపించుకోవడానికి ఇదే సరైన సమయమని తెలిపారు తెలంగాణ రాష్ట్ర సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

# శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆశీస్సులు అందరి పై ఉండాలి.

### వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ ఆలయ ధర్మకర్తలు



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నల్లగండ్ల గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయధర్మకర్త,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ మల్లన్న స్వామి కళ్యాణ విశిష్టత గురించి తెలియచేస్తూ ఒగ్గుకథలు ,పోతురాజుల విన్యాసాల నడుమ భక్తులు స్వామివారికి బోనాలు సమర్పించారు..



టీపిసిసి అధ్యక్షులు, గౌరవ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ,ప్రభుత్వ ముఖ్య సలహాదారులు మహమ్మద్ అలీ షబీర్ ,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ ,ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్ ,కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహ రెడ్డి ,ఎమ్మెల్సీ ఎం ఎస్ ప్రభాకర్ , కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,ఉప్పలపాటి శ్రీకాంత్,బొంతు శ్రీదేవి,పుష్ప నగేష్ యాదవ్, కార్పొరేషన్ చైర్మన్లు శ్రీమతి కాల్వ సుజాత, జేరిపేటి జైపాల్ , మెట్టు సాయి కుమార్ లు, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ , ప్రచార కమిటి చైర్మన్ మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ , కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు , నాయకులు పాల్గొన్నారు.

# హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

### - ఆలయ ఫౌండర్ ట్రస్టీ కల్వ మనోహర్

### - ముఖ్య అతిథిగా గుర్రాల రాంభూపాల్ రెడ్డి



కల్వకుర్తి జూన్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:-గత 40 రోజులుగా కల్వకుర్తి పట్టణంలో విశ్వహిందూ పరిషత్ మరియు శ్రీ లక్ష్మీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారు సంయుక్తంగా నిర్వహించిన చిన్నారులకు గీతా పారాయణం కార్యక్రమం ముగింపు వేడుకలు వెంకటేశ్వర దేవాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ ట్రస్టీ కల్వ మనోహర్ మాట్లాడుతూ ఈ రోజున సనాతన ధర్మం అమెరికా యూరప్ లాంటి విదేశాల్లో ఎంతో గొప్పగా కీర్తించబడుతుంది. కానీ ఇక్కడి యువత పాశ్చాత్య పోకడ పోవడం వలన సనాతన ధర్మం యొక్క గొప్పతనం తెలుసుకోలేకపోతున్నారు. సనాతన ధర్మం యొక్క విలువలను చిన్నారులలో పెంపొందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్విరామంగా దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది చిన్నారులు కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో నేర్చుకోవడం ఎంతో సంతోషం కలిగించిందని వచ్చే ఏడాది మరింత అద్భుతంగా జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి చిన్నారులకు బహుమతులు అందచేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కల్వ మనోహర్ సమయాన్ని డబ్బును వెచ్చించి ఎంతో మహోన్నతమైన కార్యక్రమం చేపట్టారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించడానికి ఎంతో అదృష్టం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు సుకన్య, వరలక్ష్మి, తిరుపతయ్య, బృంగి శీను, రవిచంద్ర, కొండూరు శీను, నరెడ్ల శేఖర్ రెడ్డి, కల్వ హరి, నర్సిరెడ్డి, గన్నోజు బాబిదేవ్, బోడ యాదగిరి, చిన్నారుల తల్లిదండ్రులు భక్తులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న పదవ తరగతి విద్యార్థుల పుట్టిన తేది వెంటనే అప్‌డేట్ చేయాలి

**విద్యార్థుల పై చదువుల అడ్మీషన్ లో ఇబ్బందులు**

**విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సత్వరమే న్యాయం చేయాలి...**

**టి.వై.ఎం.ఎస్.ఈ.యు. రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్...**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 1అపార్ ఐడి ల జనరేషన్ నేపథ్యంలో విద్యార్థుల పేర్లు, పుట్టిన తేదిలు మార్పులు చేర్పులకు ప్రభుత్వం అనుమతించడంతో సంబంధిత పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల అభీష్టం మేరకు అడ్మీషన్ రిజిష్టర్ లో, యూడైస్ లో అవసరమైన పదవ తరగతి, అన్ని తరగతుల విద్యార్థుల పుట్టిన తేదిలు పేర్లు మార్పులు చేర్పులు చేసారు. మార్పులు చేర్పులు చేయబడిన పదవ తరగతి విద్యార్థుల వివరాలు అప్ డేట్ కై సంబంధించిన రికార్డుల ధృవీకరణ పత్రాలు సంబంధింత మండల, జిల్లా విద్యాశాఖాధికారుల ద్వారా లో యస్.యస్.సి బోర్డు హైదరాబాద్ కు పంపించారు, అందులో కొందరివి అప్ డేట్ కావడం, మరి కొందరివి కాకపోవడంతో పదవ తరగతి పాసైన విద్యార్థుల ఆన్ లైన్ మెమో లో పాత పుట్టిన తేది లు రావడంతో వారు ఇంటర్ తదితర పై చదువుల అడ్మీషన్ తీసుకోవడానికై టి.సీలు, స్టడీ సర్టిఫికేట్ లకై పాఠశాలలకు రావడంతో వీటిలో ఏ పుట్టిన తేది వ్రాసీ సర్టిఫికెట్స్ మంజూరు చేయాలో తెలియని అయోమయం లో అట్టి విద్యార్థులకు సర్టిఫికెట్స్ విషయంలో కొన్ని రోజులు ఆగాలని ప్రభుత్వం నుండి అప్ డేట్ క్లియర్ కావచ్చని ప్రధానోపాధ్యాయులు తెలుపుతున్నారు. ఆలస్యం అయితే పై చదువుల అడ్మీషన్ దొరకకపోవచ్చని దొరికినా అనుకున్న కాలేజీ సీటు రాకపోవచ్చని ఆందోళనకు గురౌతున్నారు. మా సంఘం దృష్టి కి వచ్చిన ఈ విషయాలను అత్యవసరంగా భావించి విద్యార్థులకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, తెలంగాణ విద్యాశాఖకు, పరీక్షల విభాగానికి వినతి పంపినట్లు టి.వై.ఎం.ఎస్.ఈ.యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.

## గుడేటిరెడ్డి రైతు సంఘం అధ్యక్షుడిగా సోమ రమేష్ రెడ్డి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 1 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామ గుడేటి రైతు సంఘం 2025 సంవత్సరం గాను ఎన్నికలు జరిగాయి. ఇందులో సోమ రమేష్ రెడ్డిని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షునిగా తీగల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా క్యాథమ్ రాజిరెడ్డి, కోశాధికారి గా సోమ తిరుపతిరెడ్డి, మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడంజరిగింది. ఈ సందర్భంగా గుడేటిరెడ్డి రైతు సంఘం సభ్యులు కొత్తగా ఎన్నికైన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.



## ఖుషీ చిల్డ్రన్ హాస్పిటల్ ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి....మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మిథాని రోడ్ బాలాపూర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఖుషీ చిల్డ్రన్ హాస్పిటల్ ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉండి మెరుగైన వాద్యం అందించాలని అన్నారు ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు భూపాల్ రెడ్డి ,సుద్దాల లావణ్య బీరప్ప బొక్క రాజేందర్ రెడ్డి అనిల్ యాదవ్ రాజ్కుమార్ ,శ్రీను నాయక్ , బుపేష్ గౌడ్ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి షేర్ రామన్ మహిళా అధ్యక్షురాలు సునీతా,నవీన్ తదితరులు పాల్గొన్నారు..



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో అంగరంగ వైభవంగా ప్రత్యేక పల్లకి సేవ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 25

ఆదివారం (భానువాసరే ) ఆదివారం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం %-% సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.

సూర్యదేవుని వారమంతట్లో మొదటి రోజు అయిన ఆదివారం ఆరాధిస్తారు. ఇంతటి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైజి%శీ%గ్ సెక్రటరీ వొడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శి వడ్లగట్ట శంకర్, ధర్మకర్త భారతాల రాజ సాగర్, శివరామ కృష్ణ భజన మండలి వ్యవస్థాపకులు ఏపి రాజయ్య, మల్లారెడ్డి, పూరెల్లి రాజన్న, శ్రవణ్, ప్రవీణ్, సత్యనారాయణ, అర్చకులు చిలక ముక్కు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సమక్షంలో ఘనంగా గంధం రాములు జన్మ దినవేడుకలు.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంఘ సేవకులు, తెలంగాణ ఉద్యమ నాయకుడు గంధం రాములు జన్మదినం సందర్భంగా మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి వివేకానంద నగర్ లో గల పి.ఎ.సి చైర్మెన్ , శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ నివాసం కి చేరుకుని గాంధీ సమక్షంలో కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ స్నేహపూర్వకంగా అందరి తో మసలుకునే గంధం రాములు శ్రేయోభిలాషులు, మిత్రుల ఆశీస్సుల తో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు.

## రాచకొండ అభివృద్ధిపై త్వరలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం

### - రాచప్ప సమితి అధ్యక్షుడు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్



సంస్థాన్ నారాయణపూర్ జూన్ 1:( వార్త మిర్రర్ )

నారాయణపూర్ మండల కేంద్రంలోనిఎంతో ప్రసిద్ధి చెందిన రాచకొండ ప్రాంత అభివృద్ధి పైన అఖిలపక్ష సమావేశం త్వరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని రాచకొండ పర్యావరణ పర్యాటక పరిరక్షణ సమితి (రాచప్ప) అధ్యక్షుడు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర రాజధానికి మరియు విజయవాడ జాతీయ రహదారికి అతి దగ్గరలో ఉన్న రాచకొండ ప్రాంతం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నదని గుర్తు చేశారు. రోజురోజుకు కాలుష్యంతో బాధపడుతున్న హైదరాబాదు ప్రజలకు విశ్రాంతి కలగాలంటే రాచకొండ ప్రాంతమే అనువయిందిగా ఉందని తెలిపారు. ఈ రాచకొండ ప్రాంతాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేయడంతో మనుగడలోకి రాలేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాచకొండ ప్రాంతాన్ని గుర్తించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కోరారు. దీనిపైన త్వరలోనే అఖిలపక్షంతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి.

### - మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్



కల్వకుర్తి జూన్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:- ప్రభుత్వ పాఠశాల, కళాశాలలను కనుమరుగు కాకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి ఎందుకంటే ప్రభుత్వ పాఠశాలలు అన్ని వసతులు ఉండి కూడా నేడు ప్రభుత్వ పాఠశాలలో చదవటానికి విద్యార్థులు ముందుకు రాకపోవడం దురదృష్టకరం ఎందుకంటే టీచర్స్ లేకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలో కాని కళాశాలలో కానివ్వండి చాలామంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల కళాశాలలో చదవడం లేదు.అందుకు పేదవానికి విద్యకు దూరమై పరిస్థితి ఏర్పడింది. సంపాదించిన దాంట్లో ఈ ప్రైవేటు స్కూళ్లలో కాలేజీలలో పెట్టుబడులకి డబ్బులు పెట్టి చాలా ఇబ్బందుల్లో గురవుతుండ్రు ప్రజలకు ప్రభుత్వ విద్య సంస్థల పైన నమ్మకం కుదిరేయుల ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది లోపాలను సరిదిద్ది సరైన బడ్జెట్ కేటాయించి సక్రమైన విద్యను పాటు పేదలకు ఉచిత హాస్పిటల్స్ మెరుగైన వైద్యం కూడా అందిస్తే తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతులు ఉంటాయని తెలియజేస్తూ ఈ యొక్క లోపాన్ని సరిదిద్ది సక్రమమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో జాతిపితగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీని ప్రకటించాలి

### - జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయకుమార్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే అవతరణ వేడుకల్లో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితెలంగాణ జాతిపిత గా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నిప్రకటించాలని జాతీయ చేతువృత్తుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఐటి పాముల విజయ్ కుమార్ కోరారు 1969 ప్రథమ తెలంగాణ ఉద్యమ నేత స్వాతంత్ర్య సమరయోధుడు తృణ ప్రాయంగా తన మంత్రి పదవికి రాజీనామా చేసి నిఖార్సైన ఉద్యమ భావజాల ఆకాంక్షను ప్రజలలోకి తీసుకెళ్లిన ప్రజా నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 1969 నుండి 2012 వరకు కూడా తన 97వ సంవత్సరం వరకు తెలంగాణ సాధన కోసం కృషి చేసిన ధీరోదాత్తుడు బాపూజీఅలాంటి మహాయోధునికి రాష్ట్ర అవతరణ దినోత్సవం వేళ జాతిపిత గా ప్రకటన చేసి జి ఓ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వినమ్ర పూర్వకంగా కోరుతూ కేవలం పద్మశాలి జాతికే కాకుండా ఆయన అన్ని సామాజిక వర్గాల వారిని చైతన్య పరచి అందరి మన్ననలు పొందిన ఆదర్శ నేత కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు ఐటిపాముల విజయ్ కుమార్



## పుల్లెంల గ్రామశాఖ ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నల్గొండ వార్త మిర్రర్ ప్రతినిధిపుల్లెంల గ్రామశాఖ ఆధ్వర్యంలో మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని కలిసి పుల్లెంల గ్రామ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు వడ్డగాని చంద్రశేఖర్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు సీత యాదయ్య, వడ్డగాని రాఘవేందర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు మందడి శంకర్ రెడ్డి,గండు వెంకట్ గౌడ్,బొడ్డు సత్తయ్య, ముక్కముల వెంకన్న,కోలుకులపల్లి సత్తయ్య పోలె చంద్రయ్య,శివరాత్రి వెంకన్న,గంట సాయి తదితరులు పాల్గొన్నారు



## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికిజన్మదిన శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్

సంస్థాన్ నారాయణపురం జూన్ 1 :( వార్త మిర్రర్ )

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ మునుగోడు నియోజకవర్గం లోనీ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.అనంతరం కైసర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రాష్ట్రంలో త్వరలో ఏర్పడే మంత్రివర్గ విస్తరణలో భాగంగా రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తే మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చేకూరుతుంది అని ఆయన అన్నారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో త్వరలో ఏర్పడే మంత్రివర్గ విస్తరణలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావడం ఖాయం అని ఆయన తెలిపారు.



## ఘనంగా గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 2001%-%02 లో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పట్టణ కేంద్రంలోని ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్ లో గురు శిష్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ మీలాంటి ప్రతిభావంతుల్ని మళ్లీ చూడడం ఎంతో గర్వంగా ఉందని, మీరు వేర్వేరు రంగాల్లో ఎదిగి, మన పాఠశాలకు గౌరవం తీసుకొచ్చారని, మిమ్మల్ని చూసి జూనియర్లు స్ఫూర్తి పొందుతున్నారని, సమాజ సేవ చేయాలని, తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత భావం కలిగి ఉండాలని, మీ విజయానికి మూలం తల్లిదండ్రులేనని, వారి వృద్ధాప్యంలో ప్రేమ, శ్రద్ధ అవసరమని, వారిని చూసుకోవడం మన ధర్మం అని, ఇలాంటి సమ్మేళనాల ద్వారా గురు శిష్య బంధం బలపడుతుందని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలో గడిపినటువంటి మధురస్మృతులను గుర్తు చేసుకుంటూ, ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి కరస్పాండెంట్ బాలె జయశ్రీ, ఉపాధ్యాయులు రాజేశం, రాపర్తి నర్సయ్య, సత్యనారాయణ, పురుషోత్తం, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు దొంతి సతీష్, పొన్నం శ్రీకాంత్, తాటిపాముల రాజశేఖర్, భరత్, గట్టు నరేష్, నీలి రమేష్, జీవన్, అజయ్ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేట్ విజయ డెయిరీలో ఘనంగా అంతర్జాతీయ పాలదినోత్సవ వేడుకలు





సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 1.... నైపుణ్యతతో పనిచేస్తూ పాడి రైతుల శ్రేయస్సు, వినియోగదారుల ఆరోగ్యం కోసం పాడి పరిశ్రమలోని ఉద్యోగులు విజయ తెలంగాణను మరింత బలోపేతం చేయాలని విజయ తెలంగాణ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. 25వ అంతర్జాతీయ పాలదినోత్సవ వేడుకలను ఆదివారం లాలాపేట్ విజయ డెయిరీలో ఘనంగా జరుపుకున్నారు. తొలుత, సంస్థ ఎం.డి. చంద్రశేఖరరెడ్డితో కలిసి అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా సేల్ఫీ స్టాండ్ ప్రారంభించారు. తదువరి, సమాఖ్య ద్వారా తయారైన డిటీఎం పెరుగు, శుభోదయం, చిన్న నెయ్యి ప్యాకెట్లును మార్కెట్లోకి విడుదల చేశారు. అనంతరం ఎల్.బి.నగర్ లోని అనాథ విద్యార్థి గృహంలోని పిల్లలకు విజయ పాల ఉత్పత్తులు ఉచితంగా అందజేశారు. అనంతరం సమాఖ్య ఎం.డి. మాట్లాడుతు విద్యార్థి గృహంలోని పిల్లలు మరింతగా క్రమశిక్షణతో ప్రయోజకులు కావాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ అమిత్ రెడ్డి విద్యార్థి గృహ నిర్వాహకులు మార్గం రాజేశ్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జి. ఎం.లు మల్లయ్య, కవిత మల్లికార్జున్, మధుసూదన్, ఇండియన్ డైయిరీ అసోసియేషన్ న తినిధులు కృష్ణారెడ్డి, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్య సమస్యతో బాధపడుతూ మరణించిన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి

వార్తా మిర్రర్ మోత్కూరు జూన్ 1

ముశిపట్ల గ్రామానికి చెందిన మేడి నరసింహ కుమారుడు మేడి ప్రమోద్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న లికాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి లి కుటుంబాన్ని పరామర్శించి లి5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ముషిపట్ల గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లు రమేష్ , మాజీ సర్పంచ్ తండ సత్తయ్య , కెమిడీ సైదులు,మండల ప్రధాన కార్యదర్శి బుషిపాక రమేష్, బుషిపాక బిక్షం, బుషిపాక కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

### 11 ఏళ్లుగా జరగని అభివృద్ధి, సంక్షేమం

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి



మిర్యాలగూడ జూన్ 1:- (వార్త మిర్రర్)

పాలకులు మారిన విధానాలు మారటం లేదని నేటికి రాష్ట్ర అభివృద్ధి జరగటం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పట్ల వివక్ష చూపుతుందని దీనివల్ల ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీలు ఉన్న రాష్ట్రాలకు నిధుల కేటాయింపుల సహకారం అందించడం లేదని ఆరోపించారు. విభజన హామీలు కూడా అమలు కావడం లదని విమర్శించారు. గత ప్రభుత్వం అవలంబించిన విధానాలే ఇప్పటి ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. దీని వలన పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందటంలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. గత ప్రభుత్వం ఏ ప్రభుత్వం ఇప్పటివరకు పేదలకు ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేయలేదన్నారు. మహిళలకు ఇచ్చే మహాలక్ష్మి పథకం, పెంచుతామన్న ఆసరా పెన్షన్ ఇవ్వాలని, రైతు భరోసా ఇవ్వాలని, నిరుద్యోగ భృతి అమలు చేసి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్య, వైద్యం రంగాలను నిర్వీర్యం చేస్తున్నదని, ప్రైవేట్ పరంకు ప్రోత్సహిస్తున్నదన్నారు. అతిపెద్ద వ్యాపార రంగంగా విద్యా, వైద్య రంగాలను మార్చారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో గ్రామపంచాయతీలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని తక్షణమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది అసంఘటితరంగా కార్మికులు ఉన్నారని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ ప్రభుత్వం ప్రాజెక్టులకు ప్రార్థన తీయడం లేదని లిఫ్టుల ఇరిగేషన్ నిర్వహణ బాధ్యత చేపట్టడం లేదని, కట్టిన ప్రాజెక్టులు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తుందని దాని ఫలితంగా ప్రజల తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని చెప్పారు. పేద ప్రజల అభివృద్ధి జరిగినప్పుడే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, సీనియర్ నాయకులు పారేపల్లి సత్యనారాయణ రావు, లింగయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిని వెంటనే సస్పెండ్ చేయాలి

### ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డా.బుర్రి వెంకన్న డిమాండ్



కొండ మల్లేపల్లి జూన్ 01 వార్త మిర్రర్ : ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు ఆధ్వర్యంలో ఆదివారం నాడు కొండమల్లేపల్లి స్థానిక సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డా.బుర్రి వెంకన్న మాట్లాడుతూ మా పిల్లలు అంటే నీకు బానిసల, పిల్లల చేత పనులు చేయించేందుకు ఒడిగట్టిన గురుకులాల సెక్రెటరీ నీ వెంటనే సస్పెండ్ చేసి విధుల నుండి తొలగించాల నీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి. డా,, బుర్రి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిని దళితుల్ని దళిత విద్యార్థి బిడ్డలను అవమానపరిచిన తీరు అత్యంత వ్యయమైన చర్యగా భావిస్తున్నాం, "దళితుల పిల్లలు వారు ఏమైనా రాజ సింహాసనం నుంచి వచ్చారా వారేమైనా రాజుల అన్నట్టు వెటకారంగా మాట్లాడిన గురుకులాల కార్యదర్శి నీ వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వంపై మండిపడ్డారు, ఈ దేశంలో వేల సంవత్సరాల నుండి అన్నిటికీ అవమానాలకు బాధలకు భరిస్తూ ఈ దేశంలో మహాత్మ జ్యోతిబాపూలే దగ్గర నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు కూడా ఎన్నో అవమానాలు ఎదుర్కొని అసమానతలు అవమానాలను ఈసడింపులు అంతమొందించడం కోసం సమానత్వాన్ని సాధించడం కోసం ఈ దేశంలో భారత రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ అక్కులు ప్రసాదించి సమానతను సాధించడం కోసం అసమానతలు తొలగి అన్ని రంగాలలో దళితులు ముందడుగు వేయడం కోసం ప్రపంచ దేశాలు గర్వించదగ్గ భారత రాజ్యాంగం రాసి హక్కుల ప్రసాదించినటువంటి మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకొని గురుకులాలలో విద్యార్థులు విద్యను పొంది మనిషిని మనిషిగా గుర్తింపు పొందడం కోసం రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ రాజ్యాంగం వల్లఅట్టడుగు బడుగు బలహీన వర్గాలు వ్యక్తులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలలో రాణిస్తుంటే ఇది చూసి ఓర్వలేక ఒక ఐఏఎస్ అధికారి గా విధులు నిర్వహిస్తూ ఆ సమానతులతో దళిత విద్యార్థులను అవమానించే విధంగా అలుగు వర్షిని ప్రవర్తన యావత్తు దళిత జాతిని అవమానపరిచే విధంగా ఉందన్నారు, గురుకులాల కు వచ్చే పిల్లలు ఏమైనా రాజభవనం నుండి వస్తారా ఏమైనా సింహాసనం నుండి వస్తున్నారా వారు వచ్చేది పూరి గుడిసెల నుంచి కాబట్టి వారు వచ్చి వారి పనులు వారు చేసుకుని చదువుకోవాలని అవమానించడం తగదు అన్నారు ఇలాంటి అవమానకరమైన మాటలు మాట్లాడే కార్యదర్శి మా గురుకులాలకు అవసరం లేదని వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే గురుకులాల కార్యదర్శిని అలుగు వర్షిని వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు, ఎందుకంటే రాబోయే రోజుల్లో ఇంకా ఆమె దళితుల పట్ల దళిత విద్యార్థినిలు పట్ల ఎలాంటి పనులు చేపిస్తాదో కూడా ఆమె ఉద్దేశం అర్థం అవుతుందన్నారు, ఇప్పటికైనా మంత్రివర్గంలో ఉన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నేతలు వివేక్ వెంకటస్వామి లాంటి వారు చొరవ తీసుకొని ఆమెను సస్పెండ్ చేయించి గురుకులాలను కాపాడి దళిత విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు ఎస్సీ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిని వింత ప్రవర్తన యావత్తు దళిత జాతికి నష్టం జరుగుతుందన్నారు ఆమెని వెంటనే గురుకులాల నుంచి తొలగించి దళిత బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని . హెచ్చరించారు.ఎందుకంటే ఇలాంటి అధికారి వల్ల విద్యార్థిని విద్యార్థులు. చదువ లేక అటు అవమానాలు భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు, ఇలాంటి అధికారుల్ని. వెంటనే ప్రభుత్వం సస్పెండ్ చేసి గురుకులాలకు న్యాయం చేయాలని . ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డా. బుర్రి వెంకన్న . ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి కన్వీనర్ మేదరి ప్రసాద్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## తార్నాక డివిజన్ బిజేపీ ప్రధాన కార్యదర్శిగా మాడ ప్రమోద్ కుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 1 .. తార్నాక డివిజన్ బిజేపీ ప్రధాన కార్యదర్శిగా లాలాపేట్ వినోభానగర్ కు చెందిన మాడ ప్రమోద్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం లాలాపేట్ కార్తీక్ గార్డెన్లో నిర్వహించిన బిజేపీ డివిజన్ కమిటీ సభ్యుల పరిచయ కార్యక్రమంలో ప్రమోద్ ను నియమిస్తున్నట్లు బీజేపీ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్, ఘర్షమోహన్, మహేష్, సీఆర్. సంతోష్ పాటు పలువురు పాల్గొన్నారు.



## ప్రజల హక్కులను కాలరాస్తున్న మోడీ సర్కారు

### - సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు

మిర్యాలగూడ , జూన్ 1:-( వార్త మిర్రర్) ప్రజా, కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం కాలారస్తున్నదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణం రాంనగర్ లో జరిగిన సిపిఐ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని కొనసాగించి పేద ప్రజల పక్షాన నిలబడి సమస్యల పట్ల అనునిత్యం ప్రజా పోరాటాలు చేసి నా చరిత్ర సిపిఐకి ఉందన్నారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని మరిచి కార్పొరేట్ సంస్థలు అనుకూలంగా పనిచేస్తున్నారు తప్ప పేద ప్రజలు, రైతులు, కార్మికులు రోడ్డున పడి వేసి వారి మీద నల్ల చట్టాలను తీసుకొచ్చి బలి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మికులు హక్కుల కోసం వందల సంవత్సరాల క్రితం ప్రజా పోరాటాలు చేసి వారి హక్కులు సాధించుకుంటే ఆ హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉన్నది తప్ప పేద ప్రజల సంక్షేమం పథకాల విషయంలో ముందుకు పోయే ప్రయత్నం చేయట్లేదన్నారు? నిత్యవసర వస్తువుల సరుకులు ధరలు అదుపు చేయటంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు? సమావేశంలో వారు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న ఎస్కే పాషా ఎస్కే జానీ, అప్పారావు, బేగం పాల్గొన్నారు

## అరియన్ స్విమ్మింగ్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉత్సాహంగా స్విమ్మింగ్ పోటీలు





సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 1... సికింద్రాబాద్‌లోని తార్నాకలోని అరియన్ స్విమ్మింగ్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రైల్వే ఆఫీసర్స్ క్లబ్ 5-18 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం ఉత్కంఠభరితమైన ఈత పోటీని నిర్వహించింది. 70 మంది యువ ప్రతిభావంతులు పాల్గొని బంగారు, వెండి మరియు కాంస్య పతకాలను గెలుచుకున్నారు. తెలంగాణ హైకోర్టు మరియు భారత సుప్రీంకోర్టు న్యాయవాది ఎన్. అన్నపూర్ణ, ఎస్. అభిధ మా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అమూల్యమైన కృషి చేసినందుకు కిషోర్, ఎ. శ్రీనివాస్,మురళి, శ్రీనివాస్, మెహబూబ్ జిలాని ఇతర తల్లిదండ్రులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సిమ్మింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు వారు జ్ఞాపికలు, బహుమతులను అందజేశారు.



## ఘనంగా పొన్నారం జడ్పీఎస్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మందమర్రి జూన్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలం లోని పొన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2006- 07 లో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట చేరి చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. బాల్యమిత్రులు ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసు కున్నారు. పాఠశాలలో గడిపిన చిన్ననాటి మధురానుభూతులను నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లా డుతూ సుదీర్ఘ కాలం అనంతరం బాల్యమిత్రులు కలిసి చదువుకున్న పాఠశాల లో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జీవితంలో మరిచి పోలేనిదని అన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు రవి, శ్రీనివాస్, నగేష్, రాంచందర్, తిరుమల, విద్యార్థులు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతానికి అందరు కలిసి కట్టుగా పనిచేయాలి... మేకల సారంగపాణి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 1... తార్నాక డివిజన్లో బిజేపీ బలోపేతానికి అందరు కలిసి కట్టుగా పనిచేయాలని నియోజక వర్గం కంటెస్టడ్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి పేర్కొన్నారు. ఆదివారం లాలాపేట్ లో డివిజన్ బిజేపీ కమిటీ పాత, కొత్త సభ్యుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మేకల సారంగపాణి మాట్లాడుతూ డివిజన్ పాత, కొత్త కమిటీ సభ్యులందరు కలిసి కట్టుగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి వేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పకుండా గుర్తిస్తుందన్నారు. డివిజన్ అధ్యక్షులు బండారి ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు కందాడి నాగేశ్వర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వీరన్న, ప్రవీణ్ గౌడ్, రాము వర్మ, మమత, అజయ్ ముదిరాజ్, మహేష్, ప్ర మోట్కుమార్, అశ మౌతూరి, గణేష్ కుమార్, క్రాంతి కుమార్, విజయలక్ష్మి, బండారి శ్రీనివాస్, నందముదిరాజ్ విష్ణుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## భువనగిరి నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

### - బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 సందర్భంగా యాదాద్రి జిల్లా ప్రజలకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం సాగిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకుందాం ఈ సందర్భంగా తెలంగాణ అమరులకు ఘనంగా నివాళులు అర్పిద్దాం అన్నారు రాష్ట్ర సాధన కోసం భావజాల వ్యాప్తి సాగించి తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు అవశ్యకతను, సకల జనులకు బోధించి, పోరాటంలో సంబండ వర్గాలను సమీకరించి అనేక వ్యూహాలను, ఎత్తుగడలను అమలుపరిచి కేంద్రాన్ని కదిలించి, తెలంగాణకు సానుకూలంగా దేశంలోని మెజారిటీ రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించిన మన కేసీఆర్ త్యాగాలను గుర్తు చేసుకోవాలన్నారు. ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో ప్రతిష్టపరుచుకుంటూ సమర్థవంతంగా పాలనను అందించి పదేండ్ల స్వయం పాలన కాలంలో దేశానికి అభివృద్ధి సంక్షేమ రంగాల్లో తెలంగాణను ఒక రోల్ మోడల్ గా నిలిపింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు



## యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశంలో ప్రశంసలు అందుకున్న లక్ష్మీ తిరుపతి

### జరుపుల లక్ష్మీ తిరుపతిని అభినందించిన రాహుల్ గాంధీ

దేవరకొండ జూన్ 01 వార్త మిర్రర్::

న్యూఢిల్లీలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ ప్రత్యక సమీక్ష సమావేశానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మీ తిరుపతి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఈ సమావేశంలో భాగంగా రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని మహిళా విభాగంలో చురుకైన పాత్ర పోషిస్తున్న జరుపుల లక్ష్మీ తిరుపతిని రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు యూత్ కాంగ్రెస్ నేషనల్ ప్రెసిడెంట్ ఉదయ్ చీబ్ ఆయా రాష్ట్రాల యూత్ కాంగ్రెస్ మహిళలు పాల్గొన్నారు.




## ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు సత్కారం

దేవరకొండ జూన్ 01 వార్త మిర్రర్::::::

దేవరకొండ పట్టణంలో కరాటే మాస్టర్ శ్రీను నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ కరాటే క్యాంపు అభినందిస్తూ, ఎస్ జి ఎఫ్ స్టేట్ లెవెల్ స్కూల్ గేమ్స్ లో ద్వితీయ స్థానం పొందిన శివ రామకృష్ణ ను ఆర్కె సేవా ఫౌండేషన్ వారు సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ మాస్టర్ శ్రీను ను అభినందిస్తూ ఆత్మ రక్షణ కోసం కరాటే చాలా అవసరమని ముఖ్యంగా అమ్మాయిలకు చాలా అవసరమని అన్నారు.కరాటే నేర్చుకోవడం వల్ల మానసిక ఉల్లాసం, ఆరోగ్యంగా ఉంటారని ఆర్కే సేవ ఫౌండెషన్ ఎప్పుడు అండగా ఉంటుందని, వారికి చేతనైనంత వరకు సహాయ సహకారాలు చేస్తామని వచ్చిన వారికీ ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. అనంతరం విద్యార్థులకు బహుమతులు మరియు పండ్ల ను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు ఎండి.అన్వార్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, ఎండి.మాకబుల్, రాజా, మల్లేష్,మాస్టర్ జగన్, .తొంగరి ప్రతాప్,గుండాల వెంకట్, మాజీ సర్పంచ్ రామకృష్ణ, బ్రహ్మంచారీ,కొండా ప్రేమ్ కుమార్,జక్కుల లింగం,కబడ్డీ కోచ్ చరణ్,కదారి అమరేష్,కే. లింగం,సురేష్, శ్రీకాంత్,రాగ్య నాయక్, రాంబాబు,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికల నామినేషన్లు

### -అధ్యక్ష స్థానానికి త్రిముఖ పోటీ-

### -ఏకగ్రీవం కానున్న ప్రధాన కార్యదర్శి పదవి -



మందమర్రి జూన్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని మార్కెట్ పద్మశాలి సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎన్నికల కోసం నామినేషన్ల దాఖలు గడువు ఆదివారం తో ముగిసింది. తొలిరోజు అధ్యక్ష స్థానానికి అడిచెర్ల నాగేందర్, బత్తుల శ్రీనివాస్ లు , ప్రధాన కార్యదర్శి పదవికి దావనపెల్లి తిరుపతి నామినేషన్ లు దాఖలు చేయగా చివరి రోజు ఆదివారం అధ్యక్ష స్థానానికి బత్తుల సతీష్ బాబు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ముగింపు సమయానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ప్రధాన కార్యదర్శి పదవికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో అధ్యక్ష స్థానానికి త్రిముఖ పోటీ నెలకొనగా ప్రధాన కార్యదర్శి పదవికి నామినేషన్ వేసిన తిరుపతి ఏకగ్రీవంగా గెలువనున్నారు. ఇదిలా ఉండగా నామినేషన్ ల ఉపసంహారణకు ఈనెల 3వ తేదీ వరకు గడువు ఉందని, పోటీలో ఉన్న అభ్యర్థులు ఈ నెల 13వ తేదీ లోపు వ్యక్తిగతంగా సోషల్ మీడియాలో ప్రచారం ముగించాలని, ఈనెల 15న ఎన్నికలు పద్మశాలి సంఘం కార్యాలయంలోనిర్వహించడం జరుగుతుందని అడహాక్ కమిటీ సభ్యులు పుట్ట సదానందం తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా కుల బాంధవులు సహకరించాలని ఆయన కోరారు. సతీష్ బాబు వైపు కుల బాంధవులు?పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్ష స్థానానికి బరిలో నిలిచిన బత్తుల సతీష్ బాబు వైపే కుల బాంధవులు మొగ్గ చూపుతున్నట్లు స్పష్టమ వుతుంది. వ్యాపార రంగంలో, జర్నలిజంలో అంచలంచెలుగా ఎదుగుతున్న ఆయనను కుల బాంధవుల ప్రోత్సహంతో అధ్యక్ష బరిలో నిలిచారు. స్వతహాగా వ్యాపారి కావడం, ప్రజలతో, పట్టణ వ్యాపారస్తు లతో



సత్సంబంధాలు కలిగి ఉండడం, ఇదే సందర్భంలో అధికార పార్టీతో పాటు, పలు రాజకీయ పార్టీలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండడం, జర్నలిస్టుగా కొనసాగడం ఆయనకు కలిసొచ్చే అంశాలు. దీనికి తోడు యువకుడు కావడంతో పట్టణ పద్మశాలి సంఘంలో ప్రస్తుతం యువతరం సభ్యత్వం అధికంగా తీసుకోవడం యువత ఆయన వైపు నిలబడే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈనెల 15న జరగనున్న ఎన్నికల్లో బత్తుల సతీష్ బాబు ఎన్నిక లాంచనమే అని ఆయన అనుయాయులు సోషల్ మీడియాలో, కుల బంధువులతో వ్యక్తిగతంగా కలిసి ముమ్మరంగా ప్రచారం చేపడుతూ ఆయనకు అండగా నిలబడుతున్నారు. ఏదేమైనప్పటికీ యువకుడు అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న సతీష్ బాబు వైపే కుల బంధువులు మొగ్గుచూపే అవకాశం ఉన్నట్లు స్పష్టమవుతుంది.కుల బాంధవుల ప్రోత్సాహంతో సంఘం అభివృద్ధికి కృషి-బత్తుల సతీష్ బాబు - పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికి యువకుడైన తనను కుల బంధువుల ప్రోత్సాహంతో అధ్యక్ష బరిలో నిలిచానని అందరి సహకారంతో అధ్యక్షునిగా విజయం సాధించి సంఘం అభివృద్ధికి పాటుపడతానని బత్తుల సతీష్ బాబు స్పష్టం చేశారు. పద్మశాలి సమాజంలో ఇప్పటివరకు కుల సంఘం అభివృద్ధి కోసం యువత ముందుకు రాలేదని, సమాజాభివృద్ధి యువతరం చేతిలోనే ఉందని యువత, కుల బాంధవుల ప్రోత్సాహంతో సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తానని తనను ఆదరించి గెలిపించాలని కోరారు.

# లెదర్ ఇండస్ట్రియల్ పార్క్ జేఏసీ కమిటీ ఎన్నిక

మందమర్రి జూన్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి

లెదర్ పార్క్ సాధన సమితి ఆధ్వర్యంలో లెదర్ ఇండస్ట్రియల్ పార్క్ పట్టణ జేఏసీ, మంచిర్యాల జిల్లా జేఏసీ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు లెదర్ పార్క్ సాధన, చర్మకార ఉత్పత్తి దారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుగురి విజయ్ కుమార్ తెలిపారు. పట్టణం లోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన వివరించారు. పట్టణ జేఏసీ కన్వీనర్ గా నెరువట్ల శ్రీనివాస్, కో కన్వీనర్లుగా మంతెన సుమన్, ముల్కల రమేష్, కె రామకృష్ణ, నందిపేట రాజు, నెరవట్ల సుజిత్, గడ్డం అనిల్, కోలుగురి పృథ్వీరాజ్, బత్తుల సరిత, బొడ్డు వినోద, సకినాల సాయి కృష్ణ, ఎంవి గుణ, కాసిపేట స్వామి, తోకల నిరోష, జేఏసీ గౌరవ అధ్యక్షు లుగా ఉప్పులేటి నరేష్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. అలాగే మంచిర్యాల జిల్లా జేఏసీ గౌరవ అధ్యక్షులుగా పుల్లూరి లక్ష్మణ్, కన్వీనర్లుగా చిప్పకుర్తి ఐలయ్య, జంగంపల్లి రామస్వామి, పల్లె సమ్మయ్య, నందిపేట రవి, దరిపల్లి కనకయ్య, సిర్ర దివాకర్, నేరెళ్ల శంకరయ్య, ఎలుకపెల్లి మల్లేష్, సుద్దాల జనార్ధన్, ఆసంపల్లి రాయమల్లు, బచ్చలి



నర్సయ్య, వేల్పుల కిరణ్, చిలుముల కుమార్, మామిడిపల్లి ప్రకాష్, కొంకటి శ్రీనివాస్, కాసిపేట స్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా మన్నారు. జిల్లా జేఏసీ పట్టణ జేఏసీ ఆధ్వర్యంలో లెదర్ పార్క్ ఏర్పాటుతో పాటు ఉత్పత్తి సాధించేవరకు కృషి చేస్తామన్నారు. ఎంపీ ఎమ్మెల్యేలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు విడుదల చేయించి పట్టణ మనుగడకు సహకరించి, చర్మకారులతో పాటు స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా ప్రజాప్రతి నిధులు కృషి చేయాలని ఆయన కోరారు.

## లండన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన యూకే ఎన్ఆర్ఐ బిఆర్ఎస్ నాయకులు పల్లె నిశాంత్ రెడ్డి





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

లండన్ పర్యటనలో భాగంగా"ఇండియా వీక్ 2025 లో కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం కోసం విదేశీ పర్యటనలో భాగంగా లండన్‌ను సందర్శించిన సందర్భంలో, యూకే, ఎన్ఆర్ఐ బి ఆర్ ఎస్ నాయకులు పల్లె నిశాంత్ రెడ్డి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కే టి రామారావు మాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల పునరుద్ధీకరణ, యువతకు ఉద్యోగావకాశాల పై ఆయన కలలు, ఆలోచనలు ఎంతో ప్రేరణానిచ్చేలా ఉన్నాయి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి ఆయన చేసిన కృషి, ప్రత్యేకించి ఐటీ రంగంలో హైదరాబాద్ ను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చేందుకు చేసిన మార్గదర్శక పాత్ర గురించి ప్రత్యక్షంగా ఆయన నుంచే వినడం ఎంతో గర్వకారణంగా అనిపించింది అన్నారుప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయులు, ముఖ్యంగా ప్రవాస తెలంగాణ వాసుల పట్ల ఆయన చూపించిన ఆత్మీయత మరువలేనిది. టెక్నాలజీ, గ్రామీణాభివృద్ధి మరియు పాలనలో ఆయన కలిగిన లోతైన అవగాహన, భవిష్యత్తుపై ఆయనకు ఉన్న స్పష్టమైన దృక్పథం నాకు ఎంతో ప్రేరణనిచ్చాయి నిశాంత్ రెడ్డి అన్నారుకేటీఆర్ గారి విలువైన సమయాన్ని మాకోసం కేటాయించి, మమ్మల్ని హృదయపూర్వకంగా కలసినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇటువంటి నాయకులు సమాజానికి నిజంగా అవసరం అనే భావన మరింత బలపడింది తెలిపారు

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

### శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 01

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామికి,శ్రీ కాశీ విశ్వేశ్వరునికి పంచామృత అభిషేకములు అష్టోత్తర పూజా కార్యక్రమము శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయకమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి దంపతుల పేరున అర్చన ఆశీర్వచనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బువెంకటయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినము పురస్కరించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆ సీతారామచంద్రస్వామిని కాశీ విశ్వేశ్వరుని ఒకే ఒక కోరిక కోరుకోవడం జరిగింది. మునుగోడు ప్రాంత అభివృద్ధి జరగాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని త్వరలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గంలో చోటు కల్పించే విధంగా భగవత్ సంకల్పం ఉండాలని ఆ దేవదేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు. అనంతరం భక్తులకు పులిహోర స్వీట్ ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ అధ్యక్షుడు మోగుదాల రమేష్ గౌడ్, దేవాలయ ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, వెంకటేశం, వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ,మాజీ వైస్ ఎంపీపీలు ఉప్పు భద్రయ్య, బొంగు జంగయ్య, బాలకృష్ణ గౌడ్, బాబా షరీఫ్, గౌడ్, బత్తుల విప్లవ గౌడ్, దీప రాజు, బొబ్బిలి రాజేందర్, పాక చిరంజీవి, కంచర కుంట్ల రామిరెడ్డి, ఎస్ కే జానీ బాబు, బండమీద వెంకటేష్, ఊదరీ నరసింహ, తూర్పునూరు శ్రీకాంత్ గౌడ్, వర్కాల రాము గౌడ్, డాకోజి అజయ్, తదితరులు పాల్గొన్నారు..